మాతృహృదయం

[కథ]

శ్రీ హారంబ బాబు

వాన కురిసి కురిసి ఆగింది. ఊళ్లో నార్లనుంతా అడుసుకోలా నింపింది. జమీందారుగారి చేరీనుంచి కరీం కొట్టించి నట్లు అడుసు పనిమీద వస్తూన్నాడు. దారిలో పాడుపోయిన యి లుండి ఆరుగుమీద యువతి యొకతె కూచుంది.

"కుసుమా! మా అమ్మ ఏం చేస్తూంది?" అని ప్రశ్నించాడు కరీం.

వేయి చినుకుల కోకను పరుచుకొంటూ సంకోచపడి జవాబిచ్చింది కామె.

"పడుకొనుంది, బాబూ!"

"నువ్వాబుకూచుని పడుకోక ఏం చేస్తుంది! రోజంతా వచ్చి ఇదే పని చేసి వస్తున్నాను."

"నా అమ్మకు మరాకురోజులై జ్వరంగా నంది."

"జ్వరం? ముచిం. ఇంటిపన్ను కూడ చెట్టిందా?"

"ఎలా సమకూడుతుంది బాబూ! ఒక పూట తింటే ఇంకొకపూట ఉపవాసం చేయాలి"

"ఎలా సమకూడుతుంది? నేను కొన్నా లేం? ఇల్లకట్టుకొన్న జాగా పన్ను కట్టటం తెలియదూ?"

కుసుమతల్లి మీన వణకుతూ లోపలి నుంచి వచ్చి దగ్గుతూ చెప్పింది

"పన్ను కట్టాలి బాబూ! కూడబెట్టలేక పోయాను, జ్వరంవలన. ఇంట ఆధారం లేదు."

"ఇప్పుడుకూర్చి ఆధారం లేదూ? అబద్ధం కూడదు ఆ వాన్లను కరీం అట్టహాసంచేస్తూ

"నిజంగా లేదు బాబూ! ఈ మూరెడు స్థలం, ఈపాడు యిల్లు, ఇదే మాసంపద"

"సంపద ఎక్కువ కానీ, తక్కువ కానీ, పన్ను కట్టకపోతే జమీందారు రూరుకోడు"

"కూరుకోడు, నిజం. కావలసిన డబ్బు కూర్చుట మెట్లా? ఈమేడు పంట పాడయి ప్రజ లంతా కళవళపడుతున్నారు; ఇక నేను సంపాదించేదేం? బంగారు పరుచకా, ప్రజలు సుఖించనీ, పన్నంతా ఒకేమాటు చెల్లించుతాను."

"అందరూ ఇలా అంటే జమీందారు బ్రదకట మెలా?"

"అంద రిలా ఎందు కంటారు? నావంటి తిండికి లేనివా రంటారు. జమీందారు పేదల తల్లి, తండ్రి అతడు కలలోనైన లేదు అనుభవించడు. పేదలను పీడించితో ఏ ప్రయోజనం?"

"పీడించటం! న్యాయంగా రావలసిన పన్ను చెల్లించమంటే పీడించట మేం?"

"నా ఉద్దేశం అది కాదు బాబూ! ఏం చేస్తాను? నిన్నసాయంత్రం నూకలగంజి త్రాగింది, ఇంతిలిజకు కుసుమ ఉపవాసం చేస్తుంది. జాగీరు నాజీరు నీవు, మా యజమానివి. ఆలోచించు నాస్థితి."

"కుసుమ నీతలమీద చేసింది తన భారమంతా. తన పొట్టకోసం కావలసి నంత యివా రోజూ కష్టపడి తాను సంపాదించగలదూ?"

"ఈ భారం నేను జీవితమంతా మోయాలి. పాపాలేళ్లవయస్సున పెళ్లి చేసాను. ఆరోజేట ఆ మెనుగుట కుంకుమ ఆరిపోయింది."

"ఆ మెను ఒట్లు చిరిచి కష్టపడమనలేను. ఆలోచించు మా యింట నాభార్య చనిపోయింది. పిల్లలిద్దరున్నారు. వాళ్లే నాదిక్కు చిడే చాలు. ఆ మె, నీవు సుఖంగా బ్రదకవచ్చు."

"కుసుమ అనుభవంలేని పిల్ల. ఈపని చెయలేదు, బాబూ! మేఘం వేస్తూంది మళ్లా. వస్తు బాబూ! పన్ను సమకూర్చి త్వరలో చెల్లించుతాను. రా, కుసుమా!" అంటూ మీన లోనికి వెళ్లింది కుసుమచేయి పట్టుకుని.

2

నాన కురిస్తే మీన యిల్లంతా జలమయమవుతుంది. తెడిమక తిలదాచుకోటానికి కింట స్థలంలేదు. ఒకమూల ఇరుకుగా పడుకుంటే, మీన చెంత కుసుమ కూచుంది.

"చాల ఆకలిగా ఉందిగా కుసుమా?"

"అలా ఏంలేదు."

"ఆకలి ఎక్కువైనకి నచ్చిపోతుంది, అంచేత నీకాకలి లేదు. చూడు, ఆమూల కుండలో నూకలుండాలి."

"ఎలా వస్తుందమ్మా? నిన్నంతా మంట కీనాను."

"సరే. చూడు, చింతిపండుకుండలో"

"దోసెడు నూకలున్నాయి" అని చెప్పింది కుసుమ కుండలో చూసి.

"చాలవేళయింది. గంజికాచి నీ కడుపు చల్లార్చు."

"నాకంతగా ఆకలిలేదు. నీవు కొంచెం తినవమ్మా!"

"జ్వరంలో తినవచ్చా? తింటే జ్వర మెక్కువవుతుంది. నీళ్లు ఎక్కువగా పెట్టు. గంజి కొంచెం త్రాగుతాను. దంచటానికి ధాన్యం దొరుకుతుందేమో లేపు ప్రధాని యింటికి వచ్చతాను. నానకూడ మనతో సమాన పట్టేలా కురుస్తూంది"

3

బియ్యం బరువు డగటానికి కుసుమ వీధిలోనికి వెళ్లింది. మీనను కచేరీకి తీసుకవెళ్లటానికి జమీందారు సిపాయీలు వచ్చారు.

"రెండురోజులై తినలేదు. జ్వరం విడవలేదు. ఎలా వస్తాం?" అని మీన బతిమాలింది.

"గారాబపుమాటలు చాలించి త్వరగా రా. రాకపోతే కొట్టి, కట్టి తీసుక రమ్మని హుకుం జారీ అయింది" అన్నారు సిపాయీలు.

అవమానం తప్పదని భయపడి కట్టు చేయూతగా తీసుకొని వణకుతూ మీన వెళ్లింది వాళ్ల వెంట.

కచేరీలో గుమస్తాలు, సిపాయీలు, రైతులు నిండియున్నారు. పన్నువసూలెంత కావాలి, ఎంత జమ అయింది, బకాయితీ ఎంత ఉంది, పరీక్షించుతూన్నాడు జమీందారు స్వయంగా.

బలం చాలక మీన కచేరీప్రాంగణంలో దబాలున కూచుంది. వీపున లాతీతో కొట్టి "నిలుచో, హుజూరు వేంచేసియున్నారు." అన్నాడొక సిపాయి. మీన లేచి నిలుచుంది. ఆ మెను చూసి కరీం జమీందారు చెవులో ఏ మేమో చెప్పాడు. జమీందారు కన్నులెర్రజేసి పిడుపు పడినట్లుప్రశ్నించాడు.

"నీ వింక ఎంత పన్ను చెల్లించాలి?"

"తింటానికి లేదు హుజూర్!"

"ఏం, వ్యవసాయం జరగటం లేదూ?"

నాజీరు కరీం మందహాసం చేసి గుమస్తాల వంక భావసూచకంగా కన్ను గీటాడు. సిపాయీలు కూడ చూసి గ్రహించారు, ఏదో తమాషా జరుగుతుం దని. రైతుల ముఖాలు అవమానం జరుగుతుందని భయంవలన తెల్ల బారాయి. జమీందారుమాట లర్థం కాక మీన చెప్పింది.

"సంపద ఏమీ లేదు. వ్యవసాయ మెలా చేస్తా హుజూర్?"

"నోరు మూయి. నా కంట ధూళి కొట్టగలుగుతున్నావు. నీ కోసమర్తై లేదూ? ఆ మె వయస్సెంతి?" అన్నాడు జమీందారు, తన కామె గుట్టంతా తెలుసు, ఇష్టమైతే విప్పి చెపుతా నన్నట్లు ముఖభంగిమ చేస్తూ.

ఇక మీనకు తెలిసింది జమీందారుభావం. అవమానం భరించలేక ఆ మెముఖం కన్నులూ ఎర్రబారాయి. పేదరికం ఆ మె ఎంతగా సహించుతూందో భగవంతుడెఱుగు. నేను దానికితోడు అవమానం భరించటానికి ఆ మె కు శక్తి లేదు. క్రోధకంపితకంఠంతో ఆ మె చెప్పింది.

"అటువంటి వ్యవసాయం ఎవరి కిష్టమో వాళ్లకు తగునుగానీ, మావంటివాళ్లకు కాదు బాబూ!"

"మాటకు మాట జవాబిస్తూన్నావు! సిపాయీ! ఈమెను తీసుకవెళ్లి పది కొరడా దెబ్బలు కొట్టి పదిరూపాయీలు జరిమానా వసూలుచేయి. నీచులకు ఇంత మనోగర్వం! శాస్తి చేయకపోతే లాంగిరు. నాజీర్! ఈ యేడు ఎవరైనా సరే బకాయితుదపహీతంగా పన్ను చెల్లించకపోతే వెనుక ముందు లాలోచించరాదు, జ్ఞాపకముంచు."

సిపాయీలు మీనను జైలుఖానా లోనికి తీసుకవెళ్లి హుజూరుహుకుం లోటు లేక పాటించారు.

మీన యింటికి వచ్చి కూచోలేక పడిపోయింది. ఎక్కడో సంపాదించి తెచ్చిన నూకలు వండుతూంది కుసుమ; పరుగెత్తుకవచ్చి తల్లి చెంత కూచుని వీపుపై ఆదరంగా నిమిరింది.

"ఇదేం? నీ వీపు తట్లు దేరిం దేమమ్మా?"

"ఏమీ లేదు అమ్మీ! కొంచెం నీళ్లు తీసుకరా చెప్పరానంత దాహంగా నంది."

కుసుమ నీళ్లు తెచ్చియిచ్చింది. మీన కొంచెం త్రాగి కుదుటబడింది.

"అమ్మా! నిజం చెప్పవూ? నిన్ను సిపాయీలు కచేరీకి తీసుకవెళ్లా రని విన్నాను. అక్కడ నిన్ను—"వస్తూన్న ఏడ్పు ఆపుకోవటంలో వాక్యం పూర్తి కాలేదు.

"ఔనమ్మా! కొరడాతో కొట్టారు. పన్ను చెల్లించలేం. పైపెచ్చు పదిరూపాయీలు జరిమానాకూడ—" అంది మీన కంట నీరు తుడుచుకుంటూ.

4

"కుసుమా! ప్రధానియింటికి వెడతాను. వాళ్లింట ఇవ్వాళ ధాన్యం దంచుతారని విన్నాను. వెళ్లి కొంతసే సహాయం చేస్తాను" అని మీన వెళ్లింది.

ఆ మె మళ్లా వచ్చేసరికి ఇంట అన్నం కూరలు గమ్మని వాసన కొటుతూన్నవి. ఆశ్చర్యపోయి ఆ మె ప్రశ్నించింది.

"ఎలా వచ్చిం దీ సౌభాగ్యం?"

"పిన్నివచ్చి యిచ్చిందమ్మా!"

"పిన్ని? 'నా' అన్నవారు నేనుతప్ప నీ కెవ్వరూ లేరు. పిన్ని ఎవరే?"

"నీ వక్కవట ఆ మెకు. పట్నంలోఉంది. నన్ను తీసుకవడతా నంది."

"ఎన్ని ముఖం, కిళ్లీలు నమలటంవల్ల నల్ల బాటిన దంతాలు, జాజైనశరీరం, తెల్లని చీర?, బంగారంగాజులు—"

"ఆఁ. అవునమ్మా! ఆ మె—"

"లోలోన ఇటువంటి వ్యాపారం చేస్తూన్నావేం? తల్లికి తెలియకుండ పరుల నాశ్రయించుతూన్నావేం?" కోపంతో నల్లి మీన అన్నం కూరలు పారబోసింది.

కుసుమ కర్థం కాలేదు తల్లివైపు చూస్తున్న. ఏడ్పు ఆపుకోలేకపోయింది. పిన్నివచ్చి ఎంతగా ఆదరించింది! పట్నం తీసుక వెడతా నంది. అక్కడ చక్కని చీరలు, నగలు, కడుపునిండా తిండికోరికగూడ్గుంది, అమ్మతో మాటాడి వెళ్లమంటే "మళ్లా వస్తాను-పని ఉంది, వెళ్లాలి. మీ అమ్మకు నచ్చజెప్పు మళ్లా వచ్చి నిన్ను తీసుక వెడతా"నని ఆ మె తెచ్చిన బియ్యం, కూరగాయలు, వంటదినుసులు ఇచ్చి వెళ్లింది ఇవ్వాళ్లకు ఆకలితీరి తినవచ్చునని ఉత్సాహంతో వండింది కుసుమ కానీ, తల్లి పారబోసిం దంతా! కారణమేం?

కొంతసేపటికి శాంతించి మీన చెంతకు పిలిచి ఆదరించింది కుసుమను. ఆగిపోయిన ఏడ్పు తల్లి ఆదరంవలన వెలికి వచ్చింది.

"ఏడవకమ్మా! నాకుండె తరుక్కుపోతుంది."

"నా కేం అర్థం కాలేదు."

"నీ అమాయకత్వం నే నెఱుగుదును, కుసుమా! నామనస్సు స్థిరంగా లేక అలా ప్రవర్తించాను — కుసుమా! విన్నావూ? వయసుకత్తెలు కరీరాలమ్మి జీవించటం."

"విన్నాను".

"ఈ వ్యాపారం చేస్తూంది ఇవ్వాళే నిన్నాదరించిన ఆ మె; యువకులను కూడ పెట్టటానికి తిరుగుతూంది; ఇక్కడికి రెండు సార్లు ఇంతకుముందు వచ్చింది. ఏమీ ఎఱుగని అబలలను లోభం చూపించి పాపపథంలో దిగుస్తుంది. వాళ్లు మళ్లా తను యిళ్లకు రాలేరు."

"నే నామె నుట్టెఱుగను."

"నీ కెలా తెలుస్తుంది?—రోసెడు నూకలైనా దొరకలే దివ్వాళే, ఎక్కడికైనా వెళ్లి బతుకు తెస్తాను."

"ఎవరూ ఇవ్వరమ్మా! మునగచిగురు ఏతి తెచ్చాను. ఉడకబెట్టి తినవచ్చు."

"సరే. నీ వొకవిధంగా ఆకలి తీర్చుకో. నేను తినను."

ఆ రాత్రి ఆకలివలన తల్లికూళ్లకు నిద్ర లేదు. కుసుమతలను గుండెపై వేసుకొని మీన ప్రశ్నించింది,

"కుసుమా! మీనాన్న జ్ఞాపకం వస్తూంటారూ?"

"అప్పుడప్పుడు."

మీన అధికప్రసంగం చేయలేదు; ఆలోచించింది, "ఈప్రపంచాన్ని విడిచితే ఎంత సుఖంగా నుండవచ్చు!"

5

కుసుమకు జ్వరం. దప్పిక తీర్చుకోటానికి గంజి లే దంట. తల్లిగుండె తరుక్కుపోతూంది.

జమీందారుకుమార్తెకు పెళ్లి. జమీందారుగృహిణి దంపునకు ధాన్య మిస్తూంది. మీన ఆ మెదయ సంపాదించి కొంత ధాన్యం తెచ్చింది. జమీందారుగృహిణి చెప్పింది, "పిడికెడు ధాన్య మైనా నష్టం కారాదు. ఇటువంటి ధాన్యం దొరకటం అరుదు. బియ్యం తెచ్చేక మజూరీ యిస్తాను."

ధాన్యం దంచి బియ్యం కుండలో దాచి "కుసుమా! ఈబియ్యం తీసుకవెళ్లితే ఇవ్వాళ మూడురోజులకు సరిపోయిన ఆహారం లభించుతుంది." అని పని గట్టి వీధిలోనికి వెళ్లింది మీన.

మూడురోజులై కుసుమ తినలేదు. జ్వరంవలన మంచం పట్టింది. ఆకలిచేత తల తిరుగుతూంది. చూపు నిలకడ లేదు. విచేచన తప్పింది. ఎటు చూసినా బియ్యం కనిపించింది. బియ్యం నమలుతూన్నట్లనిపించింది. నిజంగా ఆ మె బియ్యం నమలుతూంది! తల్లి దాచిన కుండలో పిడికెడు బియ్యం తీసి నమలింది. మ్రింగటం కష్టమైంది. వెంటనే పొయ్యి వెలిగించి వంట ఆరంభించింది. తాను చేస్తున్నపని తనకు తెలియదు. ఉడికీఉడకని అన్నం వార్చి పళ్లెరంలో వేసి విరామం లేకుండ తింటూంది. మీన వచ్చింది.

అన్నం వాసనబట్టి గ్రహించింది మీన కుమార్తె చేసినపని. కోపం పట్టలేక "పాడుముండా! కొంప కూల్చావు" వంటూ తలపై శక్తికొలది కొట్టింది మూల నున్న కఱ్ఱతో. "అమ్మా" అని కేకవేసి కుసుమ నేల వాలింది. "ఊహూహూ"అని చెంత కూచుంది మీన.

కుసుమకేక విని వీధివాళ్లు వచ్చారు. తల్లి కూతురుని చంపింది! కబురు హుజూర్ కచేరీపోలీసులను చేరింది.

పోలీసుఇన్స్పెక్టరు, ఇద్దరు పోలీసులు వచ్చారు. జమీందారుచరణం పైతం ఆ పేదకొంపను పవిత్రం చేసింది. మీన కదలలేదు; నోట మాటలేదు; కుసుమవంక తదేకదృష్టితో చూస్తూ కూచుంది.

"తల్లి కుమార్తెను చంపగలిగింది!" అన్నాడు జమీందారాశ్చర్యంగా.

"తల్లి కాదు, పేదతనం—కడుపుమంట—పరుగురులో పరాధవం—" అంటున్నాడొకడు.

"నోరు మూయి. ఈమెను కుక్కలతో కరిపించి సజీవంగా కాల్చాలి" అన్నాడు జమీందారు.

"చేసులకు సంకెళ్లు వేయి" అన్నాడు ఇన్స్పెక్టరు పోలీసులతో.

పోలీసు మీనను సమీపించాడు.

"లే, నిలుచో"

మీన కదలలేదు. మాతుమవంక అదేచూపు

"వస్తావా? లేదా?"

"ఇటు ఈప్పి సంకెళ్లు వేయకోయ్!"

పోలీసు మీనను కదపగానే ఆ మె నిర్జీవ శరీరం కుసుమపై వాలింది.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జూన్ 21-వ తేదీ మొదలు జూన్ 27-వ తేదీ వరకు

[లగ్నఫలములను జన్మలగ్న చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు].

గ్రహస్థితి

రవి (మిథునం) చంద్రుడు (మకర, కుంభ, మీన, మేషములు) కుజుడు (మీనం) బుధశనులు (కృషభం) గురు, శుక్రులు (కటకం) 26 కుజ చంద్ర సమాంశ.

ధరలు

(గ్రహబల, దీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు.)

పట్టు, ప్రత్తి, నూలు

పట్టు నిలిచియుండును. ప్రత్తికొనుట లాభకరము. పైవారములో కొంచెము హెచ్చు సూచనలు కలవు. నూలు తాత్కాలికముగ కొంచెము హెచ్చుఅవకాశములు కలవు.

బంగారు - వెండి

28 వరకు ప్రోత్సాహకరము కాదు. 24 మధ్యాహ్నమునుండి కొంతే చలామణి హెచ్చు అవకాశములు కలవు. వ్యాపారము మొత్తముమీద అస్థిరముగ నుండును.

వాటాలు

టీ, రబ్బరు, యంత్రములవాటాలు చలామణి హెచ్చును.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లుధాన్యముల (వరి, గోధుమ మొ॥) వ్యాపారము ప్రోత్సాహకరము. నూనెదినుసులు గిరాకి హెచ్చును. మసాలావస్తువులు వివిధప్రదేశములయందు ధర వ్యత్యాసములు కలిగియుండును. పసుపు కొంత హెచ్చును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో లగ్నాధిపతి మేషరాశికి ప్రయాణంలో ఉండడంవల్ల మీ పరిస్థితులు చక్కగా గమనించితే, ఉత్తరోత్తరా మీరు ఏలా నడుచుకోవాలో గ్రహించ కలుగుతారు. వ్యాపారం క్లుప్తంగా నడుపుకుంటేనే మేలు. ఉద్యోగంలో మనస్సు నిలువదు. సామాజికకార్యాలు మెప్పు కలిగేటట్లు సామర్థ్యంతో నిర్వహించగలుగుతారు. ప్రయాణం ఉండదు. 22 యత్నలాభం. 26 తలనొప్పి, అస్వస్థత.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో మీరు సాహసించి ఏమీ చేయవద్దు. పెద్ద పెట్టుబడుల వ్యాపారాలూ, స్థిరస్థిరేతర మానుకోవడంవల్ల మేలు కలుగుతుంది. పరిస్థితులు అనుకూలంగా కన్పించి తారుమారు కావచ్చు. గృహంలో ఆనారోగ్యం, అయినవారితో అభిప్రాయభేదాలూ కలుగవచ్చు. ఖర్చు హెచ్చుగా ఉంటుంది. ప్రయాణం సాగదు. ఉద్యోగస్థితి మేలు. నూతనయత్నం 22. 23. 26 తిప్ప లాభించదు.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 24 మధ్యాహ్నందాకా ముఖ్యకార్యక్రమానికి ఏవో ఆటంకాలు కలుగుతూనే ఉంటవి. ఆరోగ్యంకూడా ప్రోత్సాహకరంగా ఉండదు. చేతికి వస్తుదనుకున్న డబ్బు సమయంలో అందకుండా మనస్సుకు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణం సాగదు. 25 నుండి మీ ఉద్యోగంలో చురాస్థిపరిస్కారంలో ప్రోత్సాహం కలుగుతుంది. చుట్టాలు వస్తారు. 23 24 నౌకరితో తిగాదా. 25. శుభవార్త.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం ధనాధిపతి వ్యయంలో ఉన్నా శుభగ్రహమధ్యంలో ఉంటంచేత ఖర్చుహెచ్చుతుంది కాని సత్కార్యాలకే వినియోగం అవుతుంది. 21.27 తేదీల్లో తిప్ప ముఖ్యపరిస్కారా లేమీ జరపడం లాభికరం కాదు. ప్రయాణం 21 తిప్ప అనుకూలంగా సాగదు. కుటుంబంలో అభిప్రాయభేదాలు కలిగి సర్దుబాటు అవుతవి. ఆరోగ్యభంగం కలుగుతుంది.

25.26 స్వల్పనష్టం, కష్టం 21 తృప్తి

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

గత (మహా) లాభాధిపత్యం బుధునికి ఉండడం చేత మనస్సుత్తిగా కోరి మరచిం దంతా వెంటనే ఫలించడం మీలో పలుమారికి అనుభవం. ప్రస్తుతం అష్టమంలో అంగారకుడు అడ్డుపడుతూ ఉన్నా రాజ్యలాభాల్లో గ్రహబలం వృత్తి వ్యాపారాల్లో ముందుకు లాగుతూ ఉంది. ప్రయాణం ఆగవచ్చు. ఈవారంలో త్వరపడి ఏమీ చేయకండి. పైవారంలో కుజ చలనం ప్రోత్సాహం కలిగిస్తుంది. 21 పుణ్యవార్తి, విందుభోజనం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో వృత్తివ్యాపారాల్లో కలిగే అవకాశాలు వినియోగించుకోవడం మీలో ఉంటుంది. పైవారంనుంచి కుజుడు వృత్తి వ్యాపారాల్లో చాలా కష్టనష్టాలు కలిగించవచ్చు. కొన ముఖ్య పరిస్కారా లన్నీ సమయోచితంగా పరిస్కారాలు చేసికోండి. లేకపోతే వెనుక విచారిస్తారు. ప్రయాణం 25, 26 తిప్ప లాభకరం కాదు. 22, 24 వైరివర్గంతో సమాధానం కుదురుతుంది. 21. శ్రమ, అశాంతి.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో లాభాధిపతి భాగ్యంలో ఉన్నా అష్టమంలో గ్రహసంబంధంవల్ల యత్నకార్యాలు సాఫీగా నడవవు. ప్రస్తుతం కుజుడు బలంగా ఉన్నాడు. అందుచేత కొంత కష్టనష్టాలు కలిగినా చివరకు జయం మీకే. ప్రయాణం 27 తిప్ప సాగదు. స్థిరాస్థిపరిస్కారాలు ఏమైనా ఉంటే ఈ వారం ముగించుకోండి. పైవారం అంగారక చలనం అబంకం కలిగించవచ్చు. 21 పుణ్యకార్యప్రవేశం. దర్జా. 26 పరిస్కారలాభం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీ ఆరోగ్య ఆర్థిక స్థితులు ప్రోత్సాహకరం కావు. అయినవారితో, సంఘంలో, అభిప్రాయభేదాలు కలుగుతవి. డబ్బుకు కసాలా ఏర్పడడంవల్ల మనస్సు స్తిమితంగా ఉండదు. ఉద్యోగంలో చిక్కులు కలుగవచ్చు. జాగ్రత్తగా ఉండండి. ప్రయాణం లాభకరం కాదు. నూతనయత్నం, పరిస్కారం 21. 27. లాభకరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

కోణాధిపతు లిద్దరూ కేంద్రాల్లో ఉండడంవల్ల ఈవారంలో ఫలితం మీరాశిచక్రాన్నమసరించి ఉంటుంది. వృత్తి వ్యాపారాదులలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మీకుల నష్టానికీ, జాగ్రత్తవల్ల నష్టం కలుగకుండా ఆపుకొని లాభంపొందడానికీ అవకాశాలు కలుగుతవి. ప్రయాణ సన్నాహం చేస్తారు కాని, జరగడం కష్టం. పరిస్కారాలేమీ వద్దు. 23. 24 శుభవార్త.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈవారంలో ఉపచయాల్లో కుజార్కబలం. కేంద్రకోణాల్లో శుభస్థితి, మీమీ వృత్తి వ్యాపారాదులలో కలిగే అవకాశాలు వినియోగించుకోడానికి యోగిస్తుంది. నూతనయత్నం, ముఖ్యపరిస్కారాలూ 21. 25. 26 ల్లో లాభకరం. ప్రయాణోద్యోగంలో వృద్ధి కలుగుతుంది. ఆరోగ్యం బాగాఉంటుంది చదువువారు శ్రద్ధ హెచ్చుతుంది.

21 విందు భోజనం. 25. 26 దర్జా. శుభకార్యం.

కుంభం

(ధనిష్ఠ 3.4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1. 2. 3. పాదాలు)

మీకు శ్రమానుభవం ఎంతైనా యుంది. ఈ ఒక్కవారం ఓర్చియుండండి. పైవారాన్నుంచి కుజబలం మీకు కొంత ప్రోత్సాహం కలిగిస్తుంది.

ఈవారంలో ద్వితీయ, పంచమాల్లో క్రూరగ్రహ బలం కుటుంబంలో, ఆరోగ్యాలు పరిగాఉండకపోడానికీ, డబ్బుకు ఒత్తిడీ కలిగించేమూచన లున్నై. ఉద్యోగస్థితి మేలుగానే ఉంటుంది. ప్రయాణం ఆగుతుంది. నూతనయత్నం, చరాస్థిపరిస్కారం ప్రస్తుతం ఆపండి.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో మీరు మీముఖ్య పరిస్కారాలూ, కోర్టుపనులూ పీలైనంతవరకు ముగించుకోవడం మంచిది. పైవారంలో ఆటంకాలు కలిగేసూచన లున్నై. ప్రయాణం సాగినా సమాధానకరంగా ఉండదు. శుభవార్త భోజనసౌఖ్యం తెస్తుంది. ఆధ్యాత్మికపరిశ్రమ, చదువూ చక్కగా సాగుతవి. స్పెక్యులేషన్ లాభకరం. 21. యత్నలాభం. 23. ఖర్చు. 25 సంతోషవార్త.

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహితవగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.



ఆటోదిల్బహార్
(రిజిస్టర్డు)
అత్తర్ల రాణి
మామూలువాటివలెగాక దిగ్భ్రమ కలిగించు అత్తరుయిది. దీర్ఘకాలంవుండు దీని సుగంధం సాటిలేనిది. యిందులో సారాయికలియదు. 2 అణాలు స్టాంపులు పంపితే శాంపిలు పంపబడును.
అన్నిచోట్ల అమ్మబడును.
సోల్ ఏజంట్లు:
ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

మదనమంజరి మాత్రలు
దాతుక్షీణత, నులలర్ధకం, స్వప్నస్కలితము, పిటికి ఉత్కృష్టమైన గుణమును యిచ్చును. వీర్యమును అధికపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బీ రు. 1/-
మదనమంజరి ఫార్మసీ, 184 సైదాపేటకారు, మద్రాసు.
సత్తి ఏజంట్లు:—డి. ఆర్. రాజుశెట్టి.
సంబల్లు ఏజంట్లు:—లక్ష్మి మెడికల్ స్టోర్సు.
సంబూరు:—ఇండియన్ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు.
ఏలూరు ఏజంట్లు:—శ్రీ కోదండరామ క్లీడింగు కో. కావలి ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

వామన్ గోపాల్‌గారి
అయోడైడ్జు
సరసపరిల్లా
రక్తమునుపరిశుభ్రపరచు దివ్యౌషధము
Dr. Gowtamarao Kesheo & Son., Thakurdwar BOMBAY 2.

బహిస్టు
"త్రినాట్" 3 దినములు సేవించిన బహిస్టు క్రమముగా యగును. దోమముల నన్నిటిని నివారణచేయును. ఆర్డరుతోపాటు గ్యారంటీ పత్రము. ఖరీదు రు. 5-8-0. 10. పిల్లింగులు.
Dr. S. H. KHAN. 42, A. P. Church gate St Fort, Bombay. Phone 21343

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేయు ఔషధాహారమిది. మందుగూపకంగా యిది నరాలనుబాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

ఆరోగ్యానికీ, దారుఢ్యానికీ పెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ పెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా వున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణశక్తి బలహీనతలు వుంటూనేవుంటవి. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కోండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

అధ్యక్షుడు—డాక్టర్ యోగీంద్రచంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. జి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్‌పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

సాధన ఔషధాలయ - ఢాకా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-ఏ, బాడీ: : మైసూరుబ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దక్షిణమండలములకు, సైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.
BSA-72.

అగ్ని, మోటారుకారు
భీమాకు

•యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు
టెలిఫోన్: 4241
Grams: "UNIGEN"
పోస్టుబాక్సు: 1207.

Printed & Published by S. Sambhu Prasad, at Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.